ది.21.11.2024

పోలీస్ కమిషనర్ కార్యాలయం  ఖమ్మం ..

ఘనంగా ట్రైనీ కానిస్టేబుళ్ల పాసింగ్ ఆవుట్ పరేడ్ (దీక్షాంత్ పరేడ్..)

సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావాలని మల్టీ జోన్ -1 ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.

తొమ్మిది నెలల బేసిక్ ఇండక్షన్ శిక్షణను పూర్తి చేసుకున్న 263 ఏఆర్, సివిల్ ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ (దీక్షాంత్ పరేడ్) గురువారం సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్, భద్రాద్రి కొత్తగూడెం ఏస్పీ రోహిత్ రాజ్ హజరైయ్యారు. ముఖ్య అతిథిగా హజరైన మల్టీ జోన్ -1 ఐజీపీ ముందుగా ట్రైనీ కానిస్టేబుళ్ల నుంచి గౌరవవందనం స్వీకరించారు.

సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం వున్న పోలీస్ శాఖలో చేరి శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు ఈరోజు నుండి పోలీస్ శాఖలో పూర్తి భాధ్యతలు నిర్వహించేందుకు నియమించబడ్డారని ఐజీపీ అన్నారు.  ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు.

పి అర్ వో




Commander





